నీతికథావల్లరి

పూర్వకవికృతంబులగు కేయూరబాహుచరిత్రము,
పంచతంత్రము అను గ్రంథములనుండి యేర్చికూర్చిన

(పద్యకథలు.)



మొదటికూర్పు 1000.

మేనేజరు
ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము,
పిఠాపురము.

1927.

[వెల 0—8—0.

పిఠాపురము.

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల,

౧౯౩[illegible].

పీఠిక.

విద్యార్థుల కుపన్యాసరూపమున విషయమును బోధించుటకంటెఁ గథారూపమున బోధించుట సులభముగా నుండును. అట్టికథలను గ్రొత్తగ వ్రాయుటకంటెఁ బూర్వకవుల కావ్యములలోని కథలను బోధించుటవలనఁ గావ్యగుణమునం దధికగౌరవము గలుగఁగలదు. కావునఁ బూర్వకవుల గ్రంథములలోనుండి మేమీ నీతికథలు విద్యార్థుల కధికోపయోగకరంబులుగా నుండునని యెంచి యేర్చి కూర్చి ప్రకటించితిమి. విద్యాధికారులు మాయుద్యమము నాదరింపవలయు నని కోరుచున్నాము.

ప్రకాశకుఁడు.

విషయసూచిక.

నీతికథావల్లరి

ప్రథమభాగము

౧. చదువుకొన్న మూర్ఖుడు

క. గార్గ్యుఁ డనువిప్రుఁ డొకరుఁడు
దుర్గారాధనముఁ జెక్కఁదొసఁగులఁ బనుచున్
దుర్గాటవిలోఁ జేయ ని
ర్గళగతిఁ దన్నుఁ జూచి యాయంబికయున్. 1

క. వర మడుగు మనిన మ్రొక్కుచు
సరభసమగుకాంక్షతోడ సంజీవని ని
ర్భరకరుణ న్నాకొసఁగుము
పరమేశ్వరి యనినఁ గొన్ని పచ్చనియాకుల్. 2

చ. తలఁచినమాత్ర నాత్మకర
తామరసంబున నున్న వాని ని
మ్ములఁ గృపచేసి పీని రస
ముం బయిపైఁ జిలికింపఁగా శవ

మ్మలకును బ్రాణముల్ గలిగి
ముంపటిరూపము వచ్చి తేజమున్
బలమును జెంది పూర్వగుణ
భంగిఁ జరించుట కల్లు నెల్లెడన్.

క. ఎండవు తఱుఁగ వనుచు నిడి
చండిక పొడఁగాన రాక చనుటయు మదిలో
నిండిన సంతసమున వి
ప్రుం డవిగొని యాత్మపురము బ్రోవనొకరుఁడున్. 4

చ. చనునెడ నిర్మనుష్య మగు
చక్కటి నప్పెనుగాన నెండిపో
యిన యొకపుండరీకశవ
మీరము వెల్పల నున్నఁ జేరఁగాఁ
జని తనకున్న యౌషధము
శక్తి నిజంబుగఁ జూడ నెంచి చే
త నలఁపి యాకులం బసరు
దానివయిం బిడిచెం గుబుద్ధియై. 5

. పిడిచిన నేమిచెప్ప నతి
భీకరదుస్సహపుండరీక మ
ప్పుడ తన నిద్ర మేల్కనిన
పోలిక మోగుచు బిట్టు లేచి య

శ్వాడఁ గగుపిప్రఁ గూయిడఁగఁ
జేసి మృతుం బొనరించి మ్రింగె మే
ల్వడసియు బుద్ధిచాలనియ
భాగ్యులు తత్ఫల మొందనేర్తురే. 6

మఱియ కళాకృషిబీజము
మఱియ తనఫలప్రదక్షమాజము తలఁపఁ
మఱియ చెలి మఱియ చుట్టము
మతిహీనులు చూడ మొరడుమ్రాకులు ధాత్రిన్. 7

౨. పోరునష్టము

నర్మదతటమున హింసా
కర్మం బొరు లెఱుఁగకుండఁ గాఁపురి మర్త్యుల్
ధర్మమునఁ జరించు కపట
ధార్మిక మొక్కపులి యొక్కతరుకుంజమునన్. 1

ఇట్లు వర్తింపుచుండ నొక్కనాఁ డవ్వనంబున మృగంబులెల్లఁ బెద్దయు నమ్మి తమ్ముఁ బరిపాలించుట వేఁడిన నదియును హింసాధర్మంబున దండనం బొనరింపంగాని న్యాయాన్యాయంబులు నిర్ణయించి మిమ్ముఁ దగుభంగి శిక్షిం

వఁగలవాఁడ ననియె నవ్విధం బట్లు చెల్లుచుండ నొక్క
నాఁడు. 2

క. ఒక్కయెడం దమలో నొక
బొక్కకు వా దడిచి శశకముఁ గపింజలముం
గ్రొక్కునఁ బఱతెంచి పులికి
మ్రొక్కుచు నిజవాద మిరువురుం జెప్పటయుఁ. 3

వ. ఆవ్యాఘ్రంబును వానితోడ. 4

గీ. ముదిసినారము కానము మున్నుపోలె
శ్రవణములు దూరమును విను శక్తి లేదు
కదియఁ జనుదెంచి చెప్పఁడు కార్యమనుచు
నవియుఁ దేకువమాలి డాయంగ నదువ. 5

క. ముందటి కాళ్ళం గొని యా
కుందేలుం గైదుఁ బట్టికొని గొంతుక నం
దంద కఱచి భక్షించి య
మందప్రీతిఁ బులి శౌర్యమత్తమై యుండెన్. 6

క. అలఁతు లగుకార్యములు ఘన
ములు నేసి చలంబు పెర్మిఁ బోరఁగ నది రా
జులచెవులఁ బడ్డ నిరుదెఱఁ
గులవారికిఁ జాల గీడగుట సందియమే. 7

౩. అకారణకలహము, ఆత్మవినాశము.

క. ధరణిపయి లాటనరపతి
పురిఁ దేనియ నమ్మికొఱకు బోయలపల్లెం
జరియించుచుండువాఁ డొక
పురుషుం డది యొక్కకలశమునఁగొని కడఁకన్. 1

వ. అరిగి యానగరంబున నొకసన్న పు వీథియందు. 2

ఉ. తేనియకుండ మోచికొని
దిక్కులు నాలుగు బిక్కమోడ్కి నే
దేనియుఁ జూచుకొంచు నొక
యేనికకట్టెదుటన్ మదాంధమై
రా నచటం దొలంగెను పు
రంబుజనంబును జూచి భీతుఁడై
తానును నుత్తరించుచుఁ బ
దంబులు తొట్రుపడంగఁ బోవుచున్. 3

గీ. వడఁకుఁ గొని నిలవఁ ద్రొక్కని యడుగు కొంత
జాతి మొగ్గతిలంబడఁ బాఱుటయును
నిండి మూఁపునఁదాల్చిన కుండ తొలఁకి
యొలికె మధుబిందు వొకకొంత యుర్విమీఁద. 4

సీ. ఆ తేనెఁబూసిన కచట నీఁగలుముసి
రిన వానిఁ బట్టంగ నని కడంకఁ
జేరె నచ్చటి కొక్క చెలఁది, యాచెలఁది మ్రిం
గిన బల్లి నొకపిల్లి దినియె, నంత
నాపిల్లిఁ గఱచె రాజాధీన మగువేట
కుక్కయొక్కటి, దానిఁ గోప మడరఁ
బొడిచె బిడాలంబు, నొడయనినగరికు
క్కలవారు చంపిరి కడఁగి దాని

గీ. దాని నాడవారు తవిలి చంపించిరి
కుక్క, నూతఁ గినిసి కుక్కవేఁట
కాండ్రు రంపఁజేగి కత సవిస్తరముగ
నృపతితోడఁ జెప్ప నృపతి యలిగి.

మ. తగ ప్రాహింవక యూరివాడప్రజలం
దాఁ జంపఁగాఁ బంచినన్
జగతీవల్లభుఁ డైన నేమి యని యు
త్సాహించి సన్నద్ధులై
నగరం గొల్లనివార లొక్క దెసయై
నానాయుధోపేతులై
తెగి భూపాలకసేనఁ దాఁకిరి మహో
ద్రేకంబుతో నార్చుచున్.

ఉ. రెండుతెఱంగుమూఁకలును
రిత్తకు రిత్త చలంబుపెంపునన్
భండన ముగ్రభంగుల నొ
నర్పఁగఁ జెక్కులు ద్రెళ్లఁ బీనుఁగుల్
కండలుఁ బ్రేవులుం గలసి
కాలువలై యెసలారె నెత్తురుల్
కుండలచారుమస్తములు
గుప్పలుగట్టె పురంబువీథులన్. 7

వ. అట్లగుటం జేసి. 8

క. క్షమసన్నపుఁగార్యము నె
క్కుడురోసముతోడఁ బెనఁగి కుమతులు వహాఖిలం
బుమగక పెద్దయు సేగిం
బమదురు చుమి లాటన్నృపతిపౌరులు వోలెన్. 9

౮. దుర్జనునిదూరముచేయవలయును.

సీ. ఒకపర్వతముమీఁద నొప్పెడుకొలనిలో
నంచలు కొన్ని యిచ్ఛానువృత్తిఁ
బగ లెల్ల విహరించి భానుఁడు గ్రుంకంగఁ
బాపాత్ములకుఁ జేరఁ బ్రాఁకరాని

యున్నతోన్నతమగు నొకగండశిలయందు
రే తెల్ల సుఖలీలఁ గ్రాలుచుండు
నట్లుండఁ దద్గ్రహణాపేక్ష నొకబోయ
తెంకిపట్టరసియుఁ దేఱిచూడ

గీ. లేక యరిగెను నొకనాఁడు కాక యొకటి,
పొద్దుగ్రుంకిన నచటుగాఁ బోయిపోయి
ఖగనినాదము విని వాని గదియవచ్చి,
యుండుటయుఁ దానిఁ గని హంసయూథ మెల్ల.

ఉ. ఎచ్చటనుండి యెచ్చటికి
నేగద వేమిపక్షియాజనాగ్ర మై
యిచ్చట నిల్చితీవనిన
నేఱి తినంజని కుక్షినిండఁ గాఁ
జెచ్చెర నున్కిపట్టునకుఁ
జేరఁగఁబోయెడిపొద్దులేమి నా
కిచ్చట నుండఁగా వలసె
నిట్టిది నావిధమంచుఁ జెప్పినన్. 2

క. అగుఁగాక నిలువు మనిహం
సగణం బంతయును బలుక సంకటపడుచున్
సుగుణుఁడు మతిమంతుం డనుఁ
దగ వెఱిఁగినయంచ యొకటి దా నిట్లనియెన్.

సీ. సబము నెంగిళ్లు దీనిభోజనము క్రూర
మిట్టిమెగ్గలు వేయును నేలచెప్ప
ఖగములంచుఁ జండాలుఁడు కాకమనుట
కదుఁ బ్రసిద్ధంబుఁగాదె యూనోడువినరె. 4

క. వల దీరే యిది మనకడ
నిలిచినఁ గీడొందు మనల నేఁ డెల్లిటిలో
పలఁ జేరకున్నఁ గాలము
తలనైనను జేరు నింత తథ్యము సుండీ. 5

వ. అనుటయుఁ గార్యం బెఱుఁగనితరుణమరాళములు కొన్ని
యమ్మతిమంతునుద్దేశించి. 6

గీ. ఇంతవల్లువాద మీకాకి యొక్కటి
యొక్కరాతిరిచట నున్నమాత్రఁ
గీడు సేరు ననుచుఁ గినువగొట్టుట
యిద్దివెఱపు గాక యెఱుక యగునె. 7

క. పెక్కులు బుద్ధులు గఱచిన
నెక్కుడు భయమనుట నిక్కమింక బహూక్తుల్
తక్కు మిదియుఁగా కిది తా
నెక్కడికిం బోవుఁ దిమిర మిప్పుడు రాఁగా. 8

క. అని పలికి దాని నుండం
బనిచి యభీష్టంబు లైనఫలములచే భో

జనమొనరింపఁగ నుండఁగఁ
దినయిమ్ముల వాయసంబు దగ నివసించెన్. 9

వ. ఇట్లు వసియించి. 10

గీ. అచట రెట్టఁబెట్టె యర్కోదయము గాఁగఁ
దడయకరిగెనంత దానిరెట్ట
శిలలసంధిఁ బొంద మొలచె నం దొకవట
భూజఫలములోని బీజముండి. 11

మ. అది నానాఁటికిఁ బెర్చి శాఖల విహా
యస్స్పర్శమై యుండఁగాఁ
బదియేండ్లం జనునంత నూడలు కడుం
బల్వారి వర్ధిల్లుచుం
గదిసెన్ వచ్చి యధిత్యకాతలమువం
కన్ మాలినఁదాఁ బ్రాఁకియ
భ్యుదితానంది కిరాతుఁ డొగ్గెనురు లా
భూజంబునం దెల్లెడన్. 12

చ. ఉరులు కుజంబునం గలయ
నొగ్గి నిషాదుఁడు చన్నమీఁద భా
స్కరుఁ డపరాద్రిఁ జేరె జల
జాతవసంబులఁ గ్రీడ మాని స
త్వరగతి మీటి మీఁదికి సి
తచ్ఛదముల్ చనుదెంచి యాఁగి వా

గురికలఁ జిక్కి యన్నియును
గుందుతఱిన్ మతిమంతుఁ డిట్లనున్. 13

మ. మన కీపాటులు వచ్చెఁ జూచితిరె నా
మాటల్ వృథాహంకృతిన్
వినఁగా నొల్లక యల్లరాత్రి యిచటన్
మీ రెల్ల వాదాడి యుం
చిన యాకాకము రెట్టలో మొలిచి హె
చ్చెం జూవె యీమఱ్ఱి డి
గ్గిన యాయూడలఁ బ్రాఁకి కాదె మన కొ
గ్గిం బోయెఁ డీజాలముల్. 14

క. తగువానిపలుకు సేయుట
తగవెఱుఁగక యడిచిపడమి తమవారలతో
సగుణత్వము గొను టుత్తము
లగుణము లటు గామి యరయ నధమగుణంబుల్. 15

చ. అనవుడు నంచ లిట్లను మ
హాత్మ భవత్ప్రతిభావిలంఘనం
బున మన కిట్టికీడిపుడు
పుట్టె నుపాయము కల్మి దీనిఁ బా
పనలవియేనిఁ బాపి హిత
బంధుల నిన్నును గాచికొమ్ము నీ

పనిచినయట్ల చేసి భట
భావముఁ జొందెద మెల్లవారమున్. 16

వ. అనుటయు మతిమంతుం డిట్లనియె—పరస్పరవశ్యు లగు బంధువు లాపద గడవవచ్చు నింకనైన మదీయవచనంబు లంగీకరించెదరేని వినుం-డని మతిమంతుం డిట్లనియె. 17

సీ. కంఠమూలంబునఁ గదిసినయీయురు
లూడిచికొనిపోవు యుక్తి లేదు
గాని చావక యుండఁ గల దుపాయం బైక
మత్యంబు గలిగిన మనకు నెల్ల
నెట్లన్న నిజ్జాల మొడ్డినవేఁటకాఁ
డేతెంచు నిందుకు వేగ తడయ
కప్పుడు మనమెల్ల నవగతప్రాణుల
కరణి నుండినఁ జాలు నురులఁ బాపి
గీ. చచ్చినవి మున్న యని తాను జంపు టుడిగి
వటముక్రింద నన్నిటి దిగవైచు వాఁడు
డిగ్గ నరుదెంచుతఱిఁ గని దిగ్గనంగఁ
బాఱిపోద మెవ్వరమును బట్టువడక. 18

వ. అనుటయు సంతసిల్లి మరాలంబు లన్నియు నిదిలెస్సమతం బని నిశ్చయించి యమ్మతిమంతునుపదేశంబున నట్లయుం డెనంత. 19

గీ. వేగుటయు వచ్చి బోయ యవ్విహగయూథ
మున్నచందంబుఁ గనుఁగొని యుల్ల మలరఁ
గెడసినవి పులుఁగు లురులచే మెడలు బిగిసి
యనుచు వట మెక్కి డిగ్గవైచె నంతవట్టు. 20

క. ఒకఁ డొకఁడు డిగ్గవైవఁగ
సకలంబును బ్రోవు గట్టి సంభ్రమమున ని
ల్వక చనె మతిమంతుఁ డొకఁడు
నొక కడపటిశాఖయందు నురి నుండంగన్. 21

గీ. ఆతనిరాకఁ దలంపక యధికభీతిఁ
బోవుటయు ఱిచ్చవడి ముండపులుఁగు లకట
మోసపుచ్చిర నన్నని డాసి బోయ
యలిగి మతిమంతుమెడ బిగ్గ నులిమి చంపె. 22

క. మతి ధృతి లేనివెడంగుల
మతి గలిపినసుమతికిం బ్రమాదము వచ్చున్
మతి గలిపిన మతిమంతుఁడు
సితచ్ఛదోత్కరముచేతఁ జెడ్డవిధమునన్. 23

క. మతిమంతుం డవ్విధమున
హతుఁ డయ్యెం దక్కఁగలుగు హంసలు దుఃఖా
యతనంబు లయ్యెఁ దముఁ గు
త్సితకాకం బొక్కరేయి సేరినకతనన్. 24

౫. కూ్రరులెప్పుడును గృతఘ్నులే.

శా. లీలానిర్జితసర్వజంతు వన బ
లిష్ఠుఁ బేరుకొన్నట్టి శా
ర్దూలం బొక్కజరన్మృగంబు నొకచో
దుర్దాంతమై వేసి త
త్కీలాలం బది మున్ను గ్రోలి యుదరో
ద్దీవ్యద్బుభుక్షానల
జ్వాలల్ తన్నలఁపంగఁ దల్పిశితమాం
సం బొంది భక్షింపఁగన్. 1

ఉ. కోఱలసంధి నెంపములు
గుర్రంకిన నంత దినక్రమంబునన్
మీఱిననొవ్వి భుక్తిఁ గొన
నేరక యానసగహ్వరంబునం
గా ఱెములాలతోడఁ బులి
గ్రిచ్చుఱ లోఁబడియుండ మ్రానిపైఁ
గూఱినవంత నొక్కద్రిమ
కుట్టవిహంగము దాని కిట్లనెన్. 2

ఉ. నొవ్వియలంపఁ గూసెదవు
నో నొకమాఱును మూయ వేల్గో
తివ్వలు తాలఁ జుట్టినను
దెంపఁగలేవు తరక్షునాథ నీ

ప్రథమభాగము.

కివ్విధ మైనయాపదకు
నేదికతంబు విధాత యక్కటా
యెవ్వరి నెట్లు సేయఁడు వి
హీనమతిం బ్రతికూలుఁ డైనచోఁ. 3

క. అనుటయు దానికిఁ జెప్పెం
దనపొందిన వేధ పులి; యుదారోపాయం
బునఁ దీనిఁ బుత్తు నేమే
లొనరించెద వని విహంగ మొయ్యనఁ బలికెన్. 4

చ. అనవుడుఁ జిత్రకాయము ప్రి
యంబున నట్టిదయేని నొక్కమే
లని మితిసేయ నేమిటికి
నాప్తసఖుండుగ నిన్నుఁ జేసి యే
వనమున నేమిజంతువు న
వారణఁ జంపిన మాంస మర్ధముం
గొను మని యిత్తు నేహితముఁ
గోరినఁ జేయుదు నీకు నెచ్చెలీ. 5

క. నావుడుఁ బెద్దయుఁ విప్పగ
నీవదనముఁ దెఱవు మనుచు నియమించి దురం
తావిర్భావితసాహస
మై విహగం బంతఁ జొచ్చె నతినిపుణతతోన్. 6

గీ. దంష్ట్రికలు పాదమునఁ గొని తన్ని సంధి
నున్న యెముకను సంచున నూఁది పట్టి
పాపి కఱిలిచి పెఱికి యాపక్షి యధిక
వేగమునఁ బులివాఁగడ వెడలిపోయి. 7

క. ద్రుమశాఖనెక్కి యెముకను
నుమిసినఁ బులినోరు నొవ్వియుడిగి మఱి దిన
క్రమమునఁ బుండాఱిన నొ
క్కమహామృగమును వధించికొని యొకచోటన్. 8

క. నమలంగా నచ్చోటికి
ద్రుమకుట్టము వచ్చి కట్టెదుట నిలిచి మృగో
త్తమ నాభుక్తికిఁ దగుమాం
సము వెట్టుము పలుకుము మృదువచనములు నాతోన్. 9

. అని పలుకుటయు. 10

. నీ వెవ్వరు మాంసం బే
లా వలసె నీకు నేను లంచము వెట్టఁ
నీవు పులుఁగ వే మృగపతి
నావచనమ్ములఁ బ్రయోజనము నీ కేలా. 11

క. అనవుడు నెఱుఁగవె నన్ను వ
దనకుహరములోనఁ జొచ్చి దాడలయెడ నా
టినశల్యముఁ బెఱికిన చెలిఁ
జనునే నను మఱవ నీకు శార్దూలపతీ. 12

వ. అనుపలుకువినినవ్వుచునది యాద్రుమకుట్టంబుతో నిట్లనియె.

గీ. కాయ లుడివోయినట్టి వృక్షంబుఁ బాఁడి
యెల్లఁ గడచిన ధేనువు నేఱుఁ గడపి
నతఁడుఁ గార్యము దీర్చినయతఁడు నపుడ
గాని యాదరణీయులు కారు పినప. 14

వ. అది యెట్టిదనిన వినుము. 15

మ. విపినాంతర్బహుసత్వఘాతుకుఁడ నై
విఖ్యాతకృత్యుండ నై
కృప యొకింతయు లేని నావదనముం
గ్రీడారతిం జొచ్చినం
గుపితత్వంబున మ్రింగినం జనఁగ నీ
కుం గ్రమ్మఱం గల్గునే
యుపకారం బన నింతకంటె మఱియుం
గొం డెద్ది యూహింపుమా. 16

వ. అని యిట్లావ్యాఘ్రింబు పరిలాపింప నప్పటికిం జేయునది
లేక ద్రుమకుట్టంబు తొలఁగిపోయి యాత్మగతంబున. 17

క. ఇలపైఁ బాదాహతమై
తలవట్టెడు నెగసి ధూళి తా నొకరునిచే
నలుఁపఁబడి వాని దోడతం
దలకిన యచ్చెనటికంటెఁ దక్కువ కాఁడే. 18

మ. అని చిత్తంబునఁ దెంపుఁజేసికొని రో
షాధిష్ఠమై పొంచి కీ
డొనరింపం దటి వేచి యుండి విహగం
బాక్రాంత యాలస్యమూ
నిన శార్దూలముకన్ను వోఁబొడిచి పూ
ర్ణీభూతసంతోషమై
చని భూజాగ్రముఁ బొంది యిట్లనియె హా
స్యప్రౌఢవాక్యంబులన్.

క. వింటే మృగమా పోయిన
కంటికి వగవకుము రెండుకన్నులు వోలియం
గొంట యుడుగుటకు నొకక
న్నంటకు సంతసముఁ జెందుఁ టుచితము నీకున్.

క. అని పలికి యది నిజేచ్ఛం
జనుటయు నయనంబునొవ్వి సైఁపక పులి య
వ్వన మమ్రివన్ వాపోవుచు
దనదు కృతఘ్నత్వమునన తా హతమయ్యెన్.

వ. కావున.

క. బలహీను లగుచు ధీమం
తుల కెగ్గులు సేసి పొందుదురు కీడు మహా
బలులయ్యు మ్రానిపోటుం
బులుఁగుఁ బరిభవించి పెద్దపులి చెడ్డక్రియన్.

౬. అల్పు లుపకారులనే యవమానింతురు.

కోసలదేశంబున ధా
రాపముఁ డనఁగాఁ గలండు రాజతఁడు నయ
వ్యాసంగము ధర్మంబున్
బాసి చరింపంగఁ దొడఁగెఁ బ్రజలు దలంకన్. 1
ఆరాజు సేయునెగ్గులు
కారణముగ జనపదమునఁ గఱవగుటయు ము
న్నారాష్ట్రంబు దమకు నా
ధారమ్ముగ నుండుకాకితండం బెల్లన్. 2
ఒకయెడం గూడుకొని. 3
ముంగిళ్ళ నెండువులు గా
నంగఁబడవు గలుగుపట్టునం గాపుఘనం
బెంగిలి మెతుకులు చల్లుట
యుం గలుగదు మున్నుపోలె నుర్విఁ దఱుచుగన్. 4
కను బలు లిడలే రిచ్చటి
వెడనూయపుటాస లెల్ల వేగ విడిచి యొం
డెడ కరిగి నేరిచినక్రియఁ
గడుపులు రక్షించుకొనుట కార్యము మనకున్. 5
అని కాకుల్ తమదేశమున్ విడిచి భ
క్ష్యాకాంక్ష నెందేనియుం

జనుచో దవ్వులఁ బోవ నొక్కెడఁ గా
సారంబులోనుండి క
న్గాని మోదంబున నీరుకాకు లనుప
క్షుల్ పక్షిజాతిత్వమా
త్రనిబద్ధం బగు బాంధవంబునన చే
రంబోయి ప్రార్థించుచున్.

ఉ. తోకొనివచ్చినం దొలుతఁ
దోయజషండము దన్ను తియ్యనీ
రేకటఁ బోవఁ గ్రోలి దరి
నిమ్మగుచెట్టుల నీడ నుండఁగాఁ
బోకలు గట్టి వారిఖగ
ముల్ తమముందటఁ బెట్టు మీలఁ జే
కాఁకలి యల్లఁ దీర్చుకొని
యచ్చట నద్దినరాత్రముండుచున్.

సీ. కదలి వేకువ నేఁగఁగడగుచో నవ్వాడు
నీరుకాకులు వచ్చి మీర లేమి
పనికి నెచ్చోటికిఁ జనియెద రనిన మా
వసియించుదేశ మవగ్రహమున
కలిగిన నాహారములు లేక యందుఁ
బండిన భూముల కొంకకదకు

నరిగెద మనిన వాయసములఁ గారండ
వములెట్టిదేని నేవలను నేల

గీ. యిచట నిల్వఁడింక దీకొల నెన్నఁడు
జలచరములు నిందుఁ జాలఁ గలవు
ననుచుఁ గాక లబ్ధ వామిషంబులు మాకు
మేము నీఁదు వెరవు లేమిఁ జేసి. 8

క. కావున నుదరము లిచ్చుట
నేవెరవునఁ బోవిచికొండు మే మనుటయు మా
మీవిధ మెఱుఁగుచు నొండొక
కావునకుం బోవనిచ్చుట తగవె మాకున్. 9

వ. అని మఱియును. 10

క. కారండవమ్ము లనియెన్
మీ రూరక కొలనికడుత నిలువుఁడు మీకా
హారంబులు గా నిచ్చెలు
వారిచరోత్కరముఁ బెట్టువారము తవియన్.

వ. అనుటయు నగుఁగాక యని నిలిచి.

మ. జలపక్షుల్ వెలిపైవఁ గొఱ్ఱవ్వ గలమ
త్స్యవ్రాతముల్ మిఁగుచున్
జలజావాసనమీపకుంజశిశిర
చ్ఛాయాప్రదేశంబులన్

లలిఁ గ్రీడించుచు నీలన ల్లమితకా
లం బచ్చటం బుచ్చి య
బ్బలిపుష్టంబులు పుష్టదేహములతోఁ
బ్రహ్లాదముం జెందుచున్. 13

క. తమదేశంబున దుర్భి
క్షము వాయుట యరసి యెఱిఁగి చనుచుండి విచా
రము సేయఁ దొడఁగె నప్పుడు
తమలో నన్నిచక్రగవితానము లెల్లన్. 14

క. కారండనములు మన కుప
కారము చేసినవి వీనిఁ గన్నుమొఱఁగి పో
నేరక యుండినఁ బ్రత్యుప
కారము సేయంగ శక్తి కలదే పిదపన్. 15

వ. అనుపలుకులు విని యందుఁ గొన్ని యిట్లనియె. 16

క. వీరికిఁ జెప్పక పోయినఁ
జోరత్వమువచ్చుఁ జెప్పి సులభప్రీతిన్
వీ రనుపఁ జనినఁ బ్రత్యుప
కారం బొకయపుడు సేయఁగావలయుఁ దుదిన్. 17

వ. అట్లగుటం జేసి. 18

క. వీరు మనకుఁ జేసినయుప
కారం బప్పగ నీడేల్ల కై కొనిపోవన్

వీరిపయిం దప్పొక్కటి
యారోపింపుదముగాక యదియెల్లఁ జెపుమ్. 19

క. అనవుడు వీరలమీఁదను
నొనరింపఁగ దోస మొకటి యొనరినయది క
ల్గనె యనుచు వెదకి కొఱఁతలు
గనుఁగొని యన్నియును జలఖగంబులకడకుఁ. 20

వ. చని వాని నుద్దేశించి. 21

క. చిరజీవము మానామము
సరకే మా కొకటి యిష్టసంచారముమై
నరుగక మీ రిట నాఁపినఁ
బరిభవములఁ బొంద నాఁపఁబడితిమి మీచేన్. 22

చ. నెల పదిప్రొద్దు లే మిచట
నిల్చినమాత్రన మాకు మీర లెం
గిలిసతతంబు వెట్టితిరి
కిల్బిషవర్తనులార యక్కటల్
కలుగనె మొట్టవారికి జ
గంబున నోడల బంట్లు బండ్ల నో
డలుఁ జనుదెంచునంట యక
టా వినరే యిటుఁజేయఁ గూడునే. 23

వ. అదియునుంగాక. 24

క. పుచ్ఛంబు లెత్తి మీవగు
పుచ్ఛంబులక్రిందు నూకుఁ బోరెఁ జూపుచు న
స్వచ్ఛ లయి నీటఁ గ్రుంకెడు
తుచ్ఛల మిముఁ దిట్టఁ జాలుదుమె యెట్లైనన్. 25

గీ. వ్రతులు మాలోన సగ ముందు వార లిచటఁ
జేరు టాదిగ నొల్ల రాహార మెపుడు
సరసిఁ గ్రుంకుచు మీఁదు పుచ్ఛములక్రిందుఁ
జూపఁ జూచుచుఁ గోఁతలు చుట్టుకొనిన. 26

వ. అని పలికి 27

క. మీకొఱగాములు సర్వము
మీ కుండుంగాకయనుచు మింటఁగ లగొనన్
గా కా యని యఱచుచు వెసఁ
గాకులు పూర్వప్రదేశగమనముఁ జెందెన్. 28

వ. అట్లగుటం జేసి.

క. ఉపకార ముత్తముఁడు తన
కృప మొక్కలమున నొసర్పఁ గిల్బిషుఁ డొకప్రి
త్యుపకారము వెదకం డొక
యుపకారమె యోయు నొండె నాపదఁ జేయున్. 30

౭. లోభము నాశనహేతువు.

సీ. విజయపురప్రాంతవిపినాంతరమునను
బోయ యొక్కఁడు వేటఁబోయి యచట
వనహస్తిఁ గనుఁగొని వల్మీక మెక్కి భ
ల్లమునఁ దుండము ద్రుంచి సమయఁజేసె
వానియెక్కిన పుట్టలోన వెల్వడి భుజం
గం బక్కిరాతునిఁ గఱచె నంత
వాఁడును మొలనున్న వాఁడికుఠారంబు
గొని దాని వధియించి కూలి యీల్గె
గీ. నచటి కొక్కనక్క యరుదెంచి ముదమంది
యేనుఁ గాఱునెలలు మానవుండు
సప్తవాసరములు సర్ప మేకదినంబుఁ
బోవుఁబొమ్మ తనకు భుక్తి యనుచు. 1

క. నేఁటి కివి గంటివెట్టఁగ
నేఁటికి నీబోయవింట నిడ్డనరము లీ
పూఁటఁ గడపఁజాలవె యొక
నాఁటం బ్రాణంబు సనునె నవసినమాత్రన్. 2

క. అని తలఁచి యెక్కుపెట్టిన
ధనువుఁ గదిసి దానికొమ్ముఁ దనగొంతుం గ్రొ
లున మోచియుండఁ జెలఁగుచుఁ
గొనయంబునరంబు లొయ్యఁ గొఱకఁ దొడంగెన్. 3

గీ. నరము లొక్కఁడొకఁడు నానిచి కొఱకంగ
గొనయ మెల్లఁ ద్రెవ్వి ధనువుకొమ్ము
మిడిసి గళమునాఁటె పెడతల వెడలినఁ
గూసికొనుచు నక్క కూలి గెడసె. 4

వ. అట్లగుటం జేసి లోభం బొప్పదు. 5

౮. అతివ్యయ మాపదకు మూలము.

గీ. పెక్కునీళులు లేనట్టి యొక్కమడుఁగు
క్రేవ నున్నత మగునారికేళ మొకటి
చీకుకొక్కెర యొకటి వసించు నచట
వారిబహుతరజలచరాహార మగుచు. 1

క. అది యొకనాఁ డంబరమునఁ
బదివేలు బకాదివారిపక్షులు సనఁగా
నదె నాకొలసాములు వో
యెద రని యడ్డముగఁ బాఱి యెక్కుడుప్రియముల్. 2

క. కావించి మీఱ లూరక
పోవుట దగ దల్లభూజమున నిలుతు మదీ
యావాసం బది యచటికి
రావలయును బాంధవాభిరంజన మొనఁగన్. 3

వ. అని తనవసియించు నారికేళంబును జూపి ప్రార్థించి మఱి యును. 4

క. కొల నొక్కటి కల దచ్చట
జలములు నాహారములు ప్రశస్తరుచులతోఁ
గలిగెడి నేఁటికి మాటలు
కొల మెల్లను బొగడ విందు గోరి యొనర్తున్. 5

వ. అను పలుకులు విని బుద్ధిమంతంబు లగు విహంగములు కొన్ని. 6

చ. వలవదు మమ్ముఁ నాఁగ గుణ
వంతుఁడ వీవు కొలంబువారిపైఁ
గలిగిన భక్తియుం బ్రియముఁ
గన్గొన సంతసమయ్యె నిచ్చలున్
నిలిచినఁగాని కాదె గమ
నింపఁగనిమ్మని పెక్కుభంగులన్
బలికినఁ బోవకున్నఁ గని
పక్షులలోపలఁ గొన్ని దానితోఁ. 7

క. ఈయూథ మిది యనంతము
నీయిర వెడలేదు నిలువ నీచెప్పినయా
తోయంబుల నాహారము
మాయెఱుఁగనియవియె యల్పమాత్రము లవియుఁ. 8

వ. అట్లుంగాక. 9

క. కనుకొలకు వంద లివి మఱి
చను నొండొకదెసకు నీవు చాలవు నీకొ
క్కని కైనను జలదాగమ
మునయంతయు నోర్చు మనుఁగు పోనిమ్ము మమున్.

చ. అనుటయుఁ బొత్తువారికృప
నన్నియుఁ గల్గెడు నన్నుఁ ద్రోచిపో
యినఁ గులమెల్లఁ గన్గొనఁగ
నిప్పుడ మేను దొఱంగువాఁడజం
డనుమఁ బతత్త్రికోటి మన
కారడిఁ బాపముఁ బొందనేఁటి కి
ట్లని యితఁ డాడ నంచుఁ జని
రందఱుఁ గొక్కెరయింటివిందులై.

వ. అట్లు పోయి.

మ. మను వెల్ల న్వెరఁజాడి మందుకయినన్
మత్స్యంబు లేకుండఁగన
ప్పుడ యొండొంటికి మున్ను మ్రింగి విహగం
బుల్ మాపు నిల్వంగ ని
క్కడ నిమ్మీయుఁ జాల దంచుఁ జనినం
గారించు పేరాఁకటన్
మఱిసెన్ గొక్కెర కొన్నిప్రొద్దులకు హీ
నంబైనదేహంబుతోఁ.

వ. అట్లగుటం జేసి. 14

క. వ్యవసాయము కొలఁదియు దే
శవిధముఁ గాలంబుఁ బూర్వసంచిత మగుసొ
మ్ము విచారింపక యుబ్బునఁ
దివిరి వ్యయముసేయునతఁడు దీనతఁ జెందున్. 15

---

౯. అవివేకులకు హితము దెలుపుటగూడ హానియే.

క. కానన మొక్కటబహుఫల
సూనక మొకభ్రమాన నొక్క సూచీముఖము
న్వానరమును దమలోపల
నూనిన నెయ్యమున నుండ నొకనాఁటి నిశిన్. 1

క. మిన్నెల్ల నీలమేఘ
చ్ఛన్నంబై యొక్కవాన సాంద్రజలంబై
మున్నుగురిసి తుదినీదయు
సన్నపుఁ జినుకులును విపినచరబాధలుగాన్. 2

వ. ఎడతెగక యున్న సమయంబున వానరంబు చలియగు
నగ్గిజిగాఁ డొకనాఁడు. 3

చ. మిసుఁగుఱుఁబుర్వు వెన్ను తగు
వృత్తిక్షపాదున నంటఁజేసి యొ

కైడనఖలోన నిడ్డ నది
యిమ్ములఁ గ్రాలెడు రూపరేఖగాఁ
దడియని గూటిలోనఁ బ్రియ
దారయుఁ దాను నుండి సీతునం
గోడుఁగుర వోయియున్న సఖుఁ
గ్రోలిఁ గనుంగొని చాలఁ గుందుచున్. 4

వ. నీడద్వారంబునకుం జనుదెంచి యతనితోడ. 5

క. వడఁకెదు గదయ్యొ వానకు
నుడుకువ లేదయ్యొ రాత్రి యుగమునుగాకె
న్నడుమ వేగునె యెవ్విధమున
నుడుగు న్నీబాధ యెట్టు లూరక నిలుతున్. 6

క. ఎడలేదు నిన్ను రమ్మనఁ
గడుసన్నము నాగృహంబు కపివర పెక్కా
డెడిదేమి యిట్టిపుట్టుగు
వడసినపుడ కాదె నాదు పౌరుష మడఁగెన్. 7

ఉ. మచ్చిక రెట్టిగాఁగఁ దన
మందిర మొంది యభీష్టవస్తువుల్
నెచ్చెలు లెల్లఁ బొంది సుఖ
లీలఁ జరింపఁగఁ జేయలేమికిన్
వెచ్చనియూర్పు నించికొని
విన్నఁదవంబును బొంది నెవ్వగ

వ. అని శార్దూలంబు పలికిన మృగేంద్రుం డిట్లనియె. 33

ఉ. గోవుల విప్రులం దఱిమి
కూడక ముట్టి భుజించు తచ్ఛరీ
రావృత మాంసపోషణము
నం దనిశంబును మేరు పెంచుటన్
గావిటువంటి కల్మషవి
కారపు మేనులు భక్ష్యభోజ్యముల్
నీవుదొలంగు మాఁకటికి
నేఁడును నోర్చెద వ్యాఘ్రపుంగవా. 34

వ. అని మదోత్కటుండు పలికినఁ బుండరీకంబు సలజ్జావనత
వదన ఖిన్నత్వంబునం దొలఁగి చనినఁ దదనంతరంబ శశ
నకుం డతనిం గదియంజని మచ్ఛరీరంబున భవదాత్మ
రక్షణంబు గావింపందగునన్న నాక్షణంబ. 35

క. వడినుతికి లొట్టిపిట్టను
మెడఁగొఱలఁ గఱచిఛిపట్టి మేదినిమీఁదం
బడఁదిగిచిన శార్దూలము
నొడఁగూడిన నక్క తాను నుదరము వ్రచ్చెన్. 36

వ. వ్రచ్చి తచ్ఛరీరమాంసంబు మృగపతికిం బెట్టి తచ్ఛేషం
బు గోమాయు వ్యాఘ్రకాకంబులనుభవించె. 37

క్రొవ్వుజూచి నన్ను నొప్పింపఁజాలవు
వాలకున్న నేనచత్తు నాశ
కీరమాంసమిపుడు ప్రియమున భక్షింపు
మనఘ నాకు దీన నగుముదంబు.

అనిన గోకంబునకు సింహం బిట్లనియె.

అల్పమాంసమిందు నాప్యాయనముగాదు
వర్ధిహింప నాకుఁ గట్టనేల
యనిన నాలకించి యమ్మృగేంద్రునితోడ
జంబుకంబు పలికె సౌమ్యభణితి.

నాదేహము నీకిచ్చితిఁ
గాదనక భుజింపు స్వామికార్యముసేయం
బ్రోదిగల నాకు నిదె నీ
పాదంబులె దిక్కుసూవె పరమార్థముగన్.

i. అనిన విని మదోత్కటుండు కాకంబుతోడఁ బల్కినట్ల యమ్మృగధూర్తంబునకుం బ్రత్యుత్తరంబిచ్చినఁ బులి కదియం జనుదెంచి సాష్టాంగ నమస్కారంబుచేసి వినయపూర్వకంబుగా నిట్లనియె.

క. ఎవ్వరు నేఁటికి నామెయిఁ
గ్రొవ్విన మాంసంబు గలదు కొను మారగిలియున్
నొవ్విఁ యును దీఱు నంతట
నవ్వల నారోగ్యమగు మృగాధిప నీకున్.

ప్పడతినినట్టిచోటను బు
భుక్షితుఁడై దురితంబు చేయఁగా
మదిఁ దలపోయకుండునె ప్రి
మాదముపుట్టుఁ దొలంగిపోదమా. 18

వ. అనినఁ గాకంబునకు శార్దూలం బిట్లనియె మఱసామి మ
హావ్యాధిపీడితుండును బుభుక్షితుండునునై యున్నయెడఁ
దొలంగిపోవుట భృత్యన్యాయంబుగా దతని సమ్ముఖంబు
నకుం బోవుదమని కదలునంతం గథనకుండుం గూడుకొ
న్న నన్నలువురుం జని సింహంబు బహిర్ద్వారంబునఁ గథ
నకుని నిలిపి మువ్వురుంజని మదోత్కటునకుం బ్రణమిల్లి
యిట్లనిరి. 19

గీ. అధిప గిరిగహ్వరముల కుగ్రాటవులకు
నరిగి యామిషమబ్బక తిరిగితిరిగి
చిక్కితిమి నీవు చిక్కి నశింపనేల
విన్నవించెద మేమొక వెరవు వినుము.

గీ. కథనకుండు మిమ్ముఁ గార్యార్థియై వచ్చి
కొలిచినాఁడు గాని నిలువలేదు
వాఁడు నీకుఁ మాకు వలయుభోజనమగుఁ
బ్రియము వదలి మట్టుపెట్టితేని. 21

వ. అని కాకంబు పలికిన విని మృగేంద్రుండు కర్ణస్పర్శపూ
ర్వకంబుగా హరిస్మరణంబుసేయుచు సభయవాక్యంబులఁ

సం॥ కొలిపించుకొని యిట్లు సేయందగునే వినుమని యి
ట్లనియె. 22

మ. ధనదానంబును నన్నదానమును గో
దానంబు భూదానముల్
విను మిట్లే యభయప్రదానమునకున్
న్నైక్యంబు తుల్యంబులో
ననరాదీయెడ నశ్వమేధ మఖపు
ణ్యాంబుల్ భయభ్రాంతుఁగా
చిన పుణ్యంబునఁ బోలదంచు సుజనుల్
చెప్పంగ వింటిందగన్. 2

వ. అనిన గాకం బిట్లనియె. 24

గీ. కులముకొఱకువిడుచుఁ గొఱగానిపుత్త్రునిఁ
గులముఁ బాయుచు నూరునిలుపుకొఱకు
భూమికొఱకువిడుచు బోరనగ్రామంబు
ధాత్రి విడుచు నృపుఁడు తనకుఁ గాను. 25

వ. కావున నేమందఱముం గలిగియుఁ బ్రయోజనంబులేదు సకలజంతురక్షకుండవగు నీ శరీరంబు నిలిచినం జాలు నా దేహంబీపూఁట కాహారంబుసేయ నవధరింపుమని వాయసంబు పలికిన విని మృగపతి యూరకున్నయెడ లబ్ధావకాశుండై తెక్కటిన మువ్వురుం గూడుకొని యతనిముందఱ నిలిచియుండ వాయసంబు మాటయు నిట్లనియె.

న్వెచ్చినయట్లు సజ్జనుఁడు
వేఱొకదుర్దశచేత నొచ్చునే. 8

క. ఓర్వం డెఱుఁగక యుండఁగ
నోర్వం డెఱుఁగంగఁ జూడకుండఁగ నోర్వం
డోర్వఁడు సూడఁగ సుజనుం
డుర్విం దనవారి కైన యొప్పము లెందున్. 9

వ. అని తగుమాటలాడి పెద్దయు వగచి మఱియు నప్పక్షి యిట్లనియె. 10

గీ. కాలఁజేతఁ బేదగావు నీయట్టివాఁ
డకట యుండఁదగిన యాలయంబు
మున్ను జేసికొనని మోసాన నీపాట్లు
పడఁగవలసె నిపుడు నడికిరేయి. 11

క. అని పక్షి హితము చెప్పిన
విని వెంగలి యైనకోఁతి వీఁ డిరవున నా
లును దాను నుండి నన్నొక
పినుఁగుం గాఁ దలఁచికాడె ప్రేలఁ దొడంగెన్. 12

క. తనయింట దివియ యుండఁగ
నను గాయు మనందు నెగడి నాతోఁ గొఱమా
లినమాటల నిసుమంతయుఁ
గొనకుండఁగ నాడె నిట్టికుటిలుఁడు కలఁడే. 13

చ. తనకఁటె యిల్లు గల్గె నఁటె
తా దొర నాకఁటె యిల్లు లేదు! న
న్ననఁ గనుఁ గ్రొవ్వె నీపులుఁగు
పుచ్చెద దీనిమదం బటంచుఁ బె
ళ్ళునఁ దరుశాఖ విర్చి కపి
యచ్చటి చేరువఁ బల్వలోదకం
బునఁ బడవైచె నంత వెత
పుట్టె ఖగాంగన కూయుచుండఁగన్. 14

వ. అప్పుడు. 15

క. లెడిసినయెలుకలు నీళ్ళం
బడి బెగడిన మనసు గలుగు ప్రాణేశ్వరి న
య్యెడ నుడిపి తెచ్చి యొండొక
యెడకుం గొని యేఁగి పక్షి యిమ్ముల నుండెన్. 16

క. కావున వివేకహీనుల
త్రోవం బోవలదు వారితోడి చెలిమి దా
సేవెంటనైన నాపద
గావింపకపోదు సుమతికలితుల కైనన్. 17

౧౦. సుమతిపగ మేలు విమతి నెయ్యమున కంటె.

క. మందరపురిఁ గాంతాజన
కందర్పుఁడు గలఁడు రాజు ఖగవృత్తిసమా
ఖ్యం దనరి బుద్ధిమంతులఁ
జెందఁడు సాక్షరుఁడు గాఁడు శిశుకాలమునన్. 1

క. గర్వోద్ధతచాపలమున
దుర్వర్తనుఁ డైన నృపసుతునిచే నిడుమల్
సర్వము గని తన్మంత్రులు
దుర్వారాసహ్యబహుళ దుఃఖాన్వితులై. 2

వ. ఆత్మగతంబున. 3

సీ. అక్షరజ్ఞుఁడు గాని యతినికి శాస్త్రపు
రాణాగమాదులు రావు సారఁగ
గ్రంథాధిగమశక్తి గలుగక శుద్ధవి
వేకంబు లేదు వివేకశుద్ధి
కలుగక కర్తవ్యకర్మ మెఱుంగఁడు
కర్తవ్య మెఱుఁగక కడఁగిచేయు
క్రియల నీగఁగరాని కిల్బిషంబులఁబొందుఁ
బాపుండు నరకకూపమునఁ ద్రెళ్లు

గీ. నరకవాసి పేదనరుఁ డగుఁ బేదయై
కడుపుకొఱకుఁ బాతకములు చేసి

రౌరవమునఁగూలు గ్రిమ్మటి నట్లె యా
పదలకెల్లఁ గుదురు చదువులేమి.

వ. అని చింతించుచుండ నక్కాలంబున.

సీ. ఎలుకవేఁటలపేర నేఁగి పట్టణములోఁ
బ్రజలయిండ్లు గూలఁద్రవ్వఁబంపుఁ
జెలఁగి జేగలకుఁ దొండలనేయఁబోయి
దాఁగి ఊరమంటపంబులు గాసినేయుఁ
గోడిపోరులపేర వాడలఁ దిరుగుచుఁ
బోడఁగన్న కడవలఁ బొలియసైచు
వేఁటకుక్కలఁ దెచ్చి విడిచి మందలలోని
మేఁకల కసికొల్పి మెచ్చియార్చుఁ

గీ. గాలకింకరులట్టి కింకరులతోడఁ
గూసి రాఁగూడి పొద్దునఁ గడుపుదోరఁగి
వెడఁగుఁదనముఁ బ్రల్లదమును వేనవేలు
మదముతోఁ జేయుచును రాకుమారుఁడిట్లు.

క. ఉరులును బోనులు గూళ్ళను
బరుసని చెద్దెములు గాలిపడగలు బొరిఁ గిం
కరులం బొడిపించెడి యా
సరభసములు దక్క నొండు సైఁప వతనికిన్.

క. ఆనరపతి యనువుగ నొక
వానరపోతంబుఁ దెచ్చి వాత్సల్యముతో

డానిఁ బెనిచి యాయుధవి
ద్యానిపుణతఁ బొందఁజేసి యనివర్ధిలుడున్. 8
కంచుకము దొడిగి కుండల
చంచత్కటకాతివేషచయమిడి శితఖ
డ్గాంచితరూపముతోఁ దన
కంచుకియై యుండఁబనిచెఁ గదలక యెపుడున్. 9
ఆరాజు మందిరో ద్యానంబునకునేఁగి
యొకనాఁడు తాను బహురాజముఖులుఁ
దడవుగాఁ గ్రీడించి యొడలు నిద్రాలసం
బగుటయునందఱు నచట నచట
వసియింపుఁ డనిపంచి వనచర మొక్కఁడు
తోడరా దట్టంపునీడ నిలిచి
పరిమళమృదుసిత పవనంబు నెలవైన
గురివెందపందిరి గుజ్జుసెజ్జ
సుప్తుఁ డగుచుండి వానరుఁ జూచి నన్ను
డాయవచ్చిన జీవుల వేయు ఖడ్గ
ధారఁ దునియంగ ననిచెప్పి కూరె నిద్రఁ
గపియుఁ బనిపూని భూపతిఁ గాచియుండె. 10
ఆసమయంబున. 11
సుమనోదామము రాజుకంధరమునన్
శోభిల్లు నత్తావికై

భ్రమరం బొక్కటిమూఁగ దానిఁగని కో
పవ్యగ్రమై క్రోఁతి ఖ
డ్గమునన్వేసినఁ దేఁటితోన ధరణీ
కాంతావతంసంబుకం
ఠము రెండయ్యె విసీతుఁ డైన పతిచే
ట్పల్ చేటు దేకుండునే. 12

---

౧౧. చెఱుపఁదలఁచువాఁడే చెడిపోవును.

గీ. నందినీనామనగరంబునందు గలఁడు
బంధుగుం డనియెడు నొక బ్రాహ్మణుండు
ధనికుఁ డఁట తొల్లి యవిలంఘ్యదైవఘటనఁ
బిన్నలై పుత్రు లుండంగఁ జేవవడియె. 1
వ. అప్పు డతం డాత్మగతంబున. 2
మ. బలవద్దైన్యము వక్త్రగహ్వరముగాఁ
బలొప్పెట్టఁ గొన్నట్టియ
ప్పులు మైచాఁటులుగాఁగ బొలసుదితం
బు ల్త్రోగుట ల్గాఁగ దు
ర్నలయూరణ్యములో భయప్రకరమూ
ర్తి కూ్రరమై యుండఁగా

దలమే వెల్వడఁజేయు లావుకలిమిన్
దారిద్ర్యశార్దూలముక్. 3

ఉ. ఐనను దీనిఁ బాపఁదగు
యత్నము చేసెదఁగాక చిత్రవ
ర్ణనగరంబులో గుణగ
రిష్ఠుఁడుఁ బూర్ణధనుండునై మదీ
యానుజుఁ డున్నవాఁడు విపు
లాఖ్యుఁడు వానికి సొమ్ముగల్గఁగా
నే నిటు బీదనై నవిధ
మిచ్చ నెఱింగిన వాఁడు కుందఁడే. 4

వ. అతం డొసంగు కనకము గొనివచ్చి యిచటం గర్షకుండ
నయ్యెద. 5

సీ. ఈలోక మింతయు నాలుగుపాళు లిం
దొకట భిక్షుకులు సోమకులు నొక్క
పాలు సేవావృత్తి బ్రదికెడువారు వి
ద్యోపజీవికులును నొక్కపాలు
వ్యవహార మాడెడువారుఁ దస్కరులును
నొకపాలు కర్షకు లొక్కపాలు
మొదలిపాళులు మూఁడుఁ బిదపటిపాలి
యనవరతంబును నపహరించు

గీ. నపహరించియు నంతంత కవి నశించు
నపహృతం బయ్యె నది వృద్ధినందుచుండుఁ
గానఁ దగురాజు గలిగినఁ గరిసనంపు
జీవనముఁ బోల దొండొకజీవనంబు. 6

క. అని తలఁచి కదలి కతిపయ
దినముల ననుజపురి చేరి తెరువున డస్సెన్
దనువు మును బేదయై నలిఁ
గినమానవముకంటె మిగులఁ గృశమై యుండన్. 7

మ. అనుజాగారముఁ జేరవచ్చిన నతం
డల్లంతఁ దా నగ్రజుం
గని సందేహము వొందియున్ గమనరే
ఖామాత్రి శోధించి క
న్గొని కన్నీరునఁ బాదము ల్గడిగి స
న్మోదమ్ముతో నెత్తి దీ
వన డగ్గుత్తిక డింద నాతఁ డదిమె
న్వాక్యంబుతోఁ దమ్మునిన్. 8

తదనంతరంబున. 9

విపులుం డగ్రజునకుఁ దగు
నుపచారంబులు ప్రమోద ముత్కటముగ ని
ష్కపుభక్తిఁ జలిపి యాతఁడు
విపన్నుఁ డగు టతనిచేత విని దుఃఖితుఁ డై. 10

వ. నిజపుత్త్రికళత్రసహితంబుగా నాతని నిష్టదేవతానిర్విశేషం
బున నారాధించుచుండ నొక్కమాసంబు చన బంధుకుం
డు తమ్మునితో నొకనాఁటిరాత్రి యెల్లి యవశ్యంబునుం
దనకుఁ బయనంబు సేయవలయు నని నిర్బంధించి పలికిన
నర్ధరాత్రిసమయంబున నవ్విపులుండు దనయంగణంబున
గతపరిసాంద్రమాధవీలతాచ్ఛన్నం బగు చూతకుంజంబు
క్రిందికిం బూర్వజుం దోడ్కొని యేఁగి వేకువన యతనిప
యనం బగుటఁ దన్నిమిత్తంబు లగు మాటలాడె. 11

క. కొనిపోవరాదు తెరువునఁ
గనకము తెక్కలిఘనంబు కాకున్నను మో
వనురాదు పెద్దహేమం
బని యన్నకుఁ దెలియఁజెప్పి యకుటిలమతియై. 12

వ. అనేకనిష్కసహస్రమూల్యం బగు నొక్కమాణిక్యం బ
నికి మ్రింగ నిచ్చి వారు ప్రభాతంబున జీర్ణమలినాంబరం
బులు ధరియించి యరుగునది యని చెప్పి యిరువురు శయ
నస్థానంబుల కరుగుటయు. 13

క. వారలపలుకులుఁ దద్వ్యా
పారంబులుఁ దెలియనెఱిఁగి ప్రమదహృదయుఁడై
చోరుం డొకరుం డచ్చటి
భూరుహమున నుండి వారు పోయినవెనుకన్. 14

ఉ. కన్నముపెట్టఁ జన్న నొక
కంచముఁ జీరయుఁ గాక యబ్బ దా
స న్నిలువం బ్రిమాద మది
చాలఁగ లాభము చేరె నాకు నే
నిన్నిశి వచ్చి వేగుతటి
నిప్పటివిప్రుని గూడి పోవుచుం
గన్నపువేఁట మాని మణిఁ
గైకొని ధన్యుఁడ నై చరించెదన్. 15

వ. అని నిశ్చయించి యచ్చటు వాసి పోయి ప్రభాతం బగు
టయు. 16

గీ. సమనమై పోవు బ్రాహ్మణుపజ్జఁ దగిలి
సాధువోలె నాతనితోడ సముచితంపు
భాషలాడుచుఁ దనచేయుపనికి నను
తలఁచికొనుఁ జోరకుండును దనమనమున. 17

క. సమను నలనడదు ముందటి
యడవిం దెగఁజూతు విప్రు నని తలఁచుచు న
య్యడవిఁ దరిసి యరుగఁగ న
క్కడఁ దెక్కలికాఁడు వచ్చి కడురోదమ్మునన్. 18

క. ఇరువురఁ గట్టియుఁ గొట్టియుఁ
బరిభవములు పెట్టఁ బేదపన్నల మనుచున్

కరుణముగఁ బలుకఁగాఁ గృప
యొరగినచిత్తముల వార లొండొరుతోడన్. 19
ఈయొడళుల కీశోకలు
వేయైనను దగవు కపటవేషము లివి యీ
మాయలకు మనకు లేదె యు
పాయము చీకుదము వీరిఁబట్టి యుదరముల్. 20
అనుచుండ నందులో ముఖ్యులగువారు. 21
వ్రిత్త మొకనికడుపు వ్రియ్యంగ నందులోఁ
బసిఁడి లేక యున్నఁ బరుని బ్రిదికి
యరుగనిత్త ముండినట్లైన నితరుని
వ్రత్త మిదియె కార్యవృత్త మనుచు. 22
నిశ్చయించి తమ యిరువురిలోపల నొకని వధియింప ను
ద్యుక్తు లగుసమయంబునం జోరుం డాత్మగతంబున. 23
ఏనేమి తలఁచి వచ్చినఁ
దానేమి తలంచె నిచట దైవం బవురా
తా నొక్కటి తలఁపఁగ విధి
తా నొక్కటి తలఁచు ననుట తథ్యం బయ్యెన్. 24
పావనుఁడు బ్రాహ్మణుం డని
భావింప కకారణముగఁ బాపాత్ముఁడ నై
యీవిప్రుఁ జంపఁదలఁచితి
నావిధి యిట్లుండ నట్లు నా కేలబ్బెన్. 25

ఉ. ఒప్పమి సేయఁడేనిఁ దగు
నుత్తమవంశజుఁ డేని నేరికిం
దప్పొనరింపఁ డేని నతి
ధార్మికుఁ డేని దురాత్ములైనవా
రప్పురుషావతంసమున
కాఱడి యొగ్గొనరింపఁ జూచినం
దప్పనె చేటు వారలకు
దైవముకన్నులు పుట్టుఁజీమలే. 26

గీ. ఇతనికడుపు వ్రచ్చి యిం దిడ్డు రత్నంబుఁ
గాంచిరేనిఁ దనదుకడుపు వ్రత్తు
రురక చంపిపోదు రూరక విడువరు
కడుపు వ్రచ్చు టెట్లు గట్టి తనకు. 27

వ. అయినను. 28

క. తనకడుపు మున్ను వ్రచ్చినఁ
గనకము లేకున్న నతనిఁ గాచెద రెట్లుం
దను విడువ రింక బహుచిం
తనములఁ బని యేల కాచెదంగా కితనిన్. 29

వ. అట్లుంగాక. 30

క. క్షీణకరుణచే బ్రాహ్మణుఁ
బ్రాణముఁ గొనఁదలఁచినట్టిపాపము మగుడం

ఘ్రాణంబుఁ గాచి యతనికిఁ
బ్రాణం బీకున్న నెట్లు పాయఁగనేర్చున్. 31

వ. అని కృతనిశ్చయుండై. 32

క. తనకడుపు మున్ను వ్రచ్చం
డనుటయు నటుఁజేసివార లందేమి యుఁ గా
ననివారై యీతని వ్ర
చ్చిన యట్టుల కాదె యేల చెనఁటిగఁజంపన్. 33

వ. అనుచు నవ్విప్రుబంధముక్తునిం జేసి నిజేచ్ఛం జనుమను
టయు. 34

క. క్రూరులచే విడివడి సుత,
దారాదులఁ గలసి యతఁడు ధన్యుం డయ్యెం
జోరుఁడు వివేకమానస
చోరుఁడు నాకమున కరిగి సుఖియై యుండెన్. 35

క. అవివేకచరిత మట్టిది
సవివేకచరిత్ర మిట్టిచందం బగుటన్
సవివేక హీను సంగతిఁ
దవులఁగవల దాపదలకుఁ దప్పఁ దలఁచినన్. 36

౧౨. మతిమంతు లుపాయముచే శత్రుల జయింతురు.

చ. ఒకపెనుగానలో నొకమ
హోన్నతభూజమునందు బాలశా
బకములఁ బ్రిస్ఫుటప్రబల
పక్షములం గలవానిఁ బ్రోచి కొం
చొకశుకి యుండు నత్తరువు
నొద్దన చిక్కని వెల్గమానియం
దొకఫణినాయకుండు గర
ళోల్బణుఁడుం డొకకోటరంబునన్.

వ. అట్లారెండును నుండ నంత నొక్కనాఁడు. 2

క. తొల్లియు నచ్చోటన తన
పిల్లలఁగొని చన్నబోయ పెద్దయుఁ గ్రూరుం
డుల్లమలర నబ్భూరుహ
మల్లన నెక్కి తనకూర్చునాత్మజయుగమున్. 3

క. చంచులు దెఱచుచు నఱవఁగ
నించుక కృపలేక పట్టు కేర్పడఁ గనిశో
కించుచు రోధించుచుఁ బల
వించుచు నాతనికిఁ జిలుకవెలఁది యిటు లనెన్. 4

క. అన్నన్న లేవె పక్షులు
కన్నులు తెఱవనివి తిన్నఁ గలదే చవినా

మన్నిఁ గొనసేల విడువఁ గ
దన్న యకట చంపఁగూడ దయ్య శిశువులన్. 5

చ. అనవుడు బోయ యిట్లను శు
 కాంగనతో నడలంగనేల నీ
తనయులఁ జంప నేను బిసి
 తంబులు బ్రోఁతిమె నాకు వీనిఁ గై
కొని వెలవెట్టు వారికడ
 కుం జని యమ్ముదు విల్చి వారునున్
బెనుతురు గాని వీని కొక
 పీడ యొనర్పరు నమ్ము నెమ్మదిన్. 6

క. అనవుడు దానికిఁ గీరాం
గన సంపఁగ నొల్ల వేనిఁ గనకము పైఁ గాం
క్షన పట్టితేని విడు నా
తనయుల నీ కేను జూపెదను హేమంబున్.

మ. ప్రికటశ్రీయుతుఁ డొక్క డీయడవిలోఁ
 బాటచ్చరశ్రేణిబా
ధకు నుల్లంబున నోడి మున్న తనయ
 ర్థంబొక్కచో డాఁచెఁ ద
ప్పక యేఁజూచితి నున్న దాపసిఁడిఁ జూ
 పంజాలుదు న్నన్నుఁ బు

త్రికులం గాచెద నెల్లనాఁడు నని పం
తం బాడి రక్షింపుమా. 8

మ. అనినం బెన్నిధి యప్పుడే కనిన యా
ట్లానందముం బొంది యే
నిను నమ్మింపుదు నంచు శాబకముల
న్నీడంబులోఁ బెట్టి చ
య్యన భూమీజము డిగ్గి బోయ నియతుం
డై యొక్కచో నిల్చియు
ర్లను బోనుల్ వెసముట్టి నమ్మఁదగుప
ల్కుల్ పల్కె నిర్వంచనన్. 9

వ. అప్పుడు కీరవనిత వానితో నిట్లనియె. 10

క. నమ్మక లవి యేమిటికిం
గ్రిమ్మఱ వచ్చెదవె నీవు ఖగమృగభయదుః
ఖమ్ములకును నాచూపెడు
సొమ్ములపైఁ జేయి వెట్టి సుఖివై నతుదిన్. 11

వ. అనిపలికి యిదె రమ్మని తోడ్కొని చని.

గీ. పూనుఁగాడియం భుజగంబు లోనున్న
వెలఁగమ్రాని పెడఁదతొఱట సూపి
దీనఁ జేయివెట్టి లోన నున్నది సవి
శేష హేమ మనుచుఁ జిలుక చెప్పె. 13

ఉ. చెప్పిన వెట్టిబోయ వల
  చేయటు పొన్నుము నందు గన్నులన్
నిప్పులు రాలుచున్న మహా
  సీయగరోజ్జ్వలభీషణోరగం
బుప్పలవాయిఁదిన్న విష
  ముగ్రిత నెక్కుడు దృష్టి చీఁకటుల్
గప్పఁగ నోరఁ బెట్టరువు
  గ్రిమ్మ మృతుండయి కూలె మేదినిన్. 14

గీ. ఆస పాపజాతి యఖిలంబుపైఁ బొఱుఁ
బసిఁడిమీఁద నేలపాఱకుండు
పసిఁడిమీఁద నాసపాటినమనుజుండు
తనకు వచ్చుకీడు తలఁపఁ గలఁడె. 15

క. తనచే నసాధ్యుఁ డగు శ
త్రుని నన్యునిచేతనైనఁ దునిఁగునటులుగా
నొనరింపవలయుఁ దా నెఱుఁ
గనివాఁడునుబోలె నీతికౌశల మెసఁగన్. 1

౧౩. మొగమోటము ముప్పు దెచ్చును.

క. యక్షపురంబునఁ గలఁ డొక
యక్షుఁడు ప్రియభాషణుఁ డన నతనివనిత ప
ద్మాక్షి నిపుణిక యనంగల
దక్షుదప్రిన్నెహలుఁ డాతఁ డయ్యతివయెడన్. 1
క. ఆరమణి గర్భభరశ్రం
గారంబున నొప్పఁ బౌరగణ మట్టియెడన్
క్షీరాబ్ధినాథునుత్సవ
మారాధం బగుటఁ జూడ నని యేగుటయున్. 2
వ. ప్రియభాషణుండు నిపుణికతోడ. 3
ఉ. కొండికదాన వెన్నఁడును
గొత్తవినోదముఁ జూడ వింటఁ గా
వుండెద నేను నీవు నను
ముత్సవ మిమ్ములఁ జూడ నన్న నీ
వుండఁగ నొంటి నేఁ జనుట
యుక్తమె కాదని పల్కితేని నీ
నిండిన చూలు మోచుకొని
నేర్తునె యచ్చటి కేను బోవఁగన్. 4
అనుటయు నీవటఁ జను మిటఁ
జనుదెంచినయంతదాఁకఁ జామా నీతా

ల్చినగర్భముఁ దాల్చెద నని
తనకుక్షిం జూలు మోచి తరుణిం బంచెన్. 5

చ. పనిచినఁ బోయి చూడ్కులకుఁ
బండు వనందగు నుత్సవంబు నిం
పెనయఁగఁ జూచి వారుఁ దమ
యిక్కలకుం జనఁగా రసాంతరం
బున మనమూఁది యింటిదెస
వోవుట మాని విభుండు మున్నుఁ జే
సిన యుపకారముం మఱచి
చేడియ చింతయొనర్చె నాత్మలోన్. 6

ఉ. ఇంటికి నేను బోఁ దడవె
యెప్పటిగర్భము నిచ్చువాఁడు నా
కంటికి నిద్రలేక యది
గైకొని మోవఁగ నేల వానిచేఁ
గొంటినొ తింటినో యతని
కుత్సితబీజము వానిమీఁదనే
తుంటతి నింత నాకొరుల
దూఱు బొగడ్తయుఁ జూడ నేఁటికిన్. 7

ఉ. చూలు వహించి వెక్కుచును
సుక్కుచు నుండి ప్రసూతివేదనం

జాలిఁ గలంగి యాపదను
జఙ్డపడంగను నాకు నేల నా
పాలిటిదయ్య మద్దొసఁగు
వాపినఁ గ్రిమ్మఱ నేల పోదునం
చాలలితాంగి వేఱ యొక
యక్షుని గూడి నిజేచ్ఛ నేఁగినన్. 8

వ. అంతట. 9

క. కడు పథికముగాఁ బెరిఁగిన
వెడమాయంబేని నూర్పు వెడలక కనులోఁ
బడి యాలికి విలపించుచు
వెడఁగగుయక్షుండు ప్రాణవిరహితుఁ డయ్యెన్. 10

క. తగ దొరల నమ్మ నెప్పుడుఁ
దగువారల నమ్మిరేనిఁ దగుఁగాక మహిం
బగవారల నమ్మఁదగదు
పగవారలకంటె వలదు భామల నమ్మన్. 11

బలుపున మెలపునఁ గేళిన
కులభామిని వెఱచుఁ గూర్చుఁ గుమతిత్వమునన్
దల నెక్కించుకొనం బతి
కులమును బ్రాణంబు సొమ్ము కోమలి చెఱచున్. 12

౧౭. దుష్టుల నమ్మియు నమ్మకుండవలెను.

క. కూరోరగగ్రహణవిష
హారియనంబరఁగునొక్కఁ డతిశయవిషదు
ర్వారము నొక సర్పంబు న
భీరుండై పట్టి వెదురుఁబెట్టియఁ బెట్టెన్. 1

క. పట్టి దానికి నెరగాఁగఁ బట్టి యొక్క
మూషకమువై చిపెట్టియమున్నవోతెఁ
గట్టిడించిన నురగంబుగఱవరాఁగ
నెలుక బెదరక దానితో నిట్టు లనియె. 2

క. నీ కుపకారము సేసెద
నా కభయం బిచ్చి కావు నా కార్యంబుల్
నీ కార్యంబులు మేలై
చేకుఱు నాతోడఁ జెలిమి చేసితివేనిన్. 3

గీ. వాఁడు పట్టినపుడ వానిచే నైనను
జావవలయుఁ దనకుఁ జావు నిజము
చచ్చియున్న నన్నుఁ జంపి చావని నీకుఁ
జెఱనయుండఁ దలఁచు టెలుక యగునె. 4

క. ఏ నధికబలుఁడ నాచే
గానిది యీ యెలుకచేతఁ గానోపునే

తానా చెలు లేవిధమున
మానుచు నిది కల్లయనుచు మదిఁ దలఁపకుమీ. 5

క. విను మెవ్వాఁ డేకార్యం
బున నిపుణుఁడు దానియందుఁ బూజ్యుఁడు హీనుం
డనవలదు సూదినయ్యెడు
పని చిక్కనికత్తిచేతఁ బాగ్గె యున్నే. 6

ఉ. చాలనభీష్టముల్ తనవ
శంబుగఁ జేయు నరోగ్యుఁడైన న
మ్మేలుఁ దలంచి దానియెడ
మిక్కిలి వేడుకసేఁత నేర్పగుం
గాలపువేఁటకాఁడు ఝష
కాంక్షన తా నుదకంబుమీఁదటన్
దేలెడు దృష్టిపై నిలుపు
దృష్టియుఁ జిత్తము నాదరంబునన్. 6

క. తనకార్యముకొఱకై హీ
నుని యొద్దకునైనఁ బోఁజను మహిం జండా
లునియింటి కుపశ్రుతికై
చనునరఁగా స్వార్థమూఁది సద్విజుఁడైనన్. 7

క. నా చెప్పినట్లు చేసిన
నీచెలువిడు నట్లుఁగాక నిలుపోవక నీ

వే చంపి నన్ను నోరను
వైచికొనిన మానునే భవత్తుతెల్లన్. 8

మ. చెఱయేఁ బాపిన నిష్టమైన వలనం
జెన్నొందఁ గ్రీడించుచున్
జిఱుఁగప్పల్ప్రవిమీలు బల్లు లెలుకల్
చిట్టెల్కలాహారముల్
వఱలన్ గుత్తుకబంటి తెమ్మెరలఁ గ్రో
లంబెట్ట పెంబాముతో
నెఱియున్ భోగముసుట్టునుంగలుగు నీ
వీక్షింపుమా నెమ్మదిన్. 9

క. అనవుడు నురగము సంతస
మున నాఖువుతోడ స్వప్నమునన్నైనను గీ
డొనరింప నీవు నాచెలి
వనుమానముఁ దక్కినమ్మ మానందముతోన్. 1(

వ. ఇక్కరండనిగ్రిహ మెట్లుడి పెదవుడుపుమనుటయు. 1

క. ఏనొక మంత్రిముసీతల
పైనుండి జపించి జపము వారించి తగం
గానినుఁ బిలిచెద కదలక
నీ నయనయుగంబు మూసి నిలు మందాకన్. 1

చ. అని నియమించి దాని శిర
మంజకరెక్కి కరండనిగ్రహం

బనువుఁగఁ జేసి యాఖునక
మప్పుడ పోయె ననంతరంబు లో
చనములు విచ్చిచూచి మది
సంతసమున్ వగపుందలిర్పనా
కనుమన తానుఁ నేగి భుజ
గం బొకబొక్కవసించి యాత్మలోన్. 13

క. ఎలుక కపటమున నాక
న్నులు వ్రామెను మ్రింగలేద నో రెరియఁ గటా
తొలఁగెద నిఁకేఁటి బ్రతుకని
తలఁచె దురాత్మకుల కెందుఁ దగవులు గలవే. 14

క. కెలనికి మేలుగఁ దనకుం
గలిగెడు నిండ్రిత్వమైనఁ గాదనుఁ దుదిఁదాఁ
బొలిసిన మేలని తలఁచును
ఖలుఁ డొకనికిఁ గీడుసేయఁ గలిగినఁ జాలున్. 15

వ. ఇట్లుండి దాని బిలద్వారంబెఱింగి యయ్యాశీవిషం బమ్మూ
షకంబునకు దోషం బాపాదించు నభిలాషంబున. 16

గీ. దానిబొక్కకడకుఁ దా నేఁగి నాప్రాణ
సఖుఁడ యేఁగుదెమ్ము సత్వరముగ
నొక్కచోటనుండి యుచితసల్లాపమ్ముల్
సేయవలె నటంచుఁ జీరుటయును. 17

క. తాఁగలు పెక్కులు లోపల
బాఁగై తను ముట్టినపుడ పట్టువడక లో
డాఁగి చని వెలికి వెలువడి
పోఁ గనుమలు గలుగునట్టి బొక్కయెదిరికిన్. 18

వ. వచ్చి మృద్బద్ధంబైన బిలిద్వారంబున నిల్చి యాద్విజి
హ్వాంబుతో నిట్లనియె. 19

క. నన్ను మును నీవు గాచితి
నిన్నుం జెఱ నేను వాపి నిలిపితి నాకై
మున్ను గల కరుణ మఱవక
మన్నింపుము నాకు నంత మానవ చాలున్. 20

గీ. వియ్యమందఁ బోక కయ్య మొనర్చుట
చెలిమిసేఁత తమకుఁ దలము గాని
వారితోడఁ దగదు వలదు నీచెలిమికి
నేను హీనబలుఁడ నెంతవాఁడ. 21

క. మున్నీవు నాకు వైరివి
మిన్నక కార్యార్థమాత్రమిత్రత్వమున
న్నన్ను సహింపుదువే చను
మిన్నిపలుకు లేల వెఱతు నే నినుఁ జేరన్. 23

వ. అనుటయు నయ్యహి సిగ్గువడి పోయె నమ్మూషకంబును
సుఖంబున నుండె. 23

క. నమ్మక పోరాదనుతఱి
నమ్మి రిపునిఁగలసి నమ్మనడచుట యొప్పన్
బిమ్మట నేమఱక తొలఁగి
నమ్మక యుండంగవలయు నరవర వానిన్. 24

౧౫. కారణము లేనిపని చేయరాదు.

చ. ఒక నగరంబుచేరువ మ
హోన్నత దేవగృహంబు జీర్ణమై
వికలతనొంది యగ్రము భు
వింబడియుండఁగ దానిఁజూచి యు
త్సుకమతి నొక్క వైశ్యుఁ డది
తొల్లిటియందము నొందునట్లుగా
నకుటిలవృత్తిఁజేయుఁడని
యర్థములిచ్చిన శిల్పకారులున్. 1

క. ఇయ్యకొని నగరుగట్టుచు
నయ్యెడ నొక చేవదూల మది పలకలుగా
వ్రియ్యుటకు నాడనాడను
జయ్యనఁ గీలములుగాడఁ జఱచిన పిదపన్. 2

గీ. పొట్టఁబెట్టుకొనుటకై పొట్టఁజేరంబడినఁ బోయిరింట్లకువార
లాసమీపతరుల నాశ్రయించి
తిరుగు మర్కటములు దేవాలయంబున
కవల నివల మెలఁగుచుండె నెడను.

సీ. గుడియెక్కి తరులపైఁ గుప్పించునవియును
దరువులపైనుండి దాఁటునవియు
నురుతరశాఖల నూఁగాడు నవియును
బ్రాకారములు బ్రాఁకి పాఱునవియు
గోపురంబులమీఁదఁ గూర్చుండునవియును
గోళ్ళఁ బిక్కలుపీఁకి గోఁకునవియు
నిక్కుచు బొమలెత్తి వెక్కిరించెడునవి
యొండొంటితోఁబోరి యోడునవియు

గీ. నిట్లు వానరయూథంబు లిట్టునట్టు
సహజమగు చాపలంబున సంభ్రమింప
వానిలోపల నొక వృద్ధవానరంబు
దారముగఁబోలె దైవవిధిప్రేరణమున.

క. కీలాకీర్ణస్తంభము
లోలతమై నెక్కి నెత్తియుఁగో నండంబుల్
వ్రేలంగ రెండుకరముల
నీలం బెకలించి లావుచేఁ దిగియంగన్. 5

క. బిగువెడలి నీలయూడిన
నగచర బీజంబు లిఱుక నానొప్పిఁగడుఁ
నెగఁడొంది మొఱలు వెట్టుచుఁ
డెగియెఁ మర్కటము దానిత్రిమ్మట వింటే. 6

వ. కావునఁ దమకుం గారణంబు లేని పనికిం జొచ్చిన మానవు
లు పెక్కుచిక్కులకు లోనగుదురు. 7

---

౧౬. స్వయంకృతాపరాధము.

ఉ. కలఁడిల దేవశర్మ యనఁ
గా నొకయోగి యతండు పెక్కు ది
క్కులఁ జరియించి నేర్పునఁగఁ
గూర్చిన యర్థము కంథలోపలం
బొలుపుగఁ బోసిసై చుకొని
పోవఁగ నత్తెఱఁ గెల్లఁగాంచి ము
చ్చిలుటకు శిష్యభావమునఁ
జేరి యొకానొక దుర్జనుండొగిఁ. 1

గీ. నామమాషాఢభూతినా నటనమెఱసి
కదిసిభయభక్తులతనికిఁ గానఁబడఁగఁ

బరము విశ్వాస మెసఁగంగఁ బనులుచేసి
మెలఁగుసంతటఁ దపసియు మిగులనమ్మె. 2

క. ఈకంథ నాకు బ్రేఁగవి
చేకొన నాషాఢభూతిచే నిచ్చి యతం
డాకందువ వనమధ్య త
టాకముఁ బొలుపారఁజూచి డాసికడంకన్. 3

క. ఆచమనం బొనరింపఁగ
నాచేరువ మేషయుగళ మత్యుగ్రముగాఁ
దోఁచియును మస్తకంబులఁ
దాచియుఁ దమలోనఁబోరఁ దానవ్వేళన్. 4

గీ. తగరుదోయి తలలు దాఁకంగఁ దాఁకంగఁ
బగిలిరక్తమొలికిపడుచు గట్టి
కరడుకట్ట మాంసఖండంబుగాఁజూచి
ఫేరవంబుమిగులఁ జేరవచ్చె. 5

వ. ఆరక్తం బాస్వాదింపఁగోరి మేషయుద్ధమధ్యంబని తలంప
నెఱుంగక దుర్బుద్ధియగు జంబుకంబు జిహ్వాచాపలంబునఁ
దద్రక్తం బుపయోగించు సమయంబున. 6

క. మునివాసివెనుక వెనుకకుఁ
జనితాఁకుతగళ్ళపడుమఁ జచ్చిన నక్కన్
గనుఁగొని వగచుచు భిక్షుఁడు
డెనయఁగ నాషాఢభూతి నెలమిం బిలువన్. 7

వ. వాఁడంతకమున్న వసుభరితంబైన తూకంథ నపహరించి
చనిన నెఱింగి మోసపోయితినని భిక్షుకుండు దనమనంబున
మేషయుద్ధమధ్యంబున జంబుకంబునకును నాషాఢభూతి
వలనఁ దనకును ననర్థకంబు లయ్యెననుచుం జింతింపుచుం
బోయె. ౪

౧౭. వంచకుని వంచించియే శాస్తి చేయవలయును.

చ. గురుసరసీతటంబునకుఁ
గొక్కెరవృద్ధొకఁ డేగుదెంచి ని
ర్భర నియమవ్రతాచరణ
భావముదోఁపఁగ మోము వాంచి కం
ధరముఁ గదించి కన్నుఁగవ
దార్కొనమూసిన దానిఁ జూచి యా
చ్చెరువునఁ గర్కటంబచటఁ
జేరి మృదూక్తుల నల్ల నిట్లనున్. 1

గీ. మిగులనాఁకంటి పెలువ నొగిలి నీవు
చిక్కియును మోము గదిసినఁ జేరకునికి
యద్భుతంబయ్యెఁ జెప్పుమా యని కుళీర
మడుగ దానికి బకవిభుఁ డనియె నపుడు. 2

సీ. పక్షాలంకులనైన నిట్టట్టు మెలఁగెడు
మీనుల భక్షించి మేను పెంతుఁ
బెంచుచో నొకనాఁడు పిడుఁగుఁబోలెడు వార్త
నా చెవినాటిన నాఁటనుండి
కడుపువిచారింపఁ గడువిచారంబునఁ
జిక్కితి నేమని చెప్పవాఁడ
ననినఁ గుళీరమేమని వింటివీవన్నఁ
గొక్కెర కన్నీరు గ్రుక్కుకొనుచుఁ

గీ. ననియెఁ గైవర్తులిచటికి నరుగుదెంచి
వలలు నూఁతలు మొదలుగా వలయునట్టి
సాధనంబులుగొని జలజంతుకోటిఁ
బొరిఁగొనఁగవత్తు మనఁగను బొసఁగవింటి. 3

గీ. అనికుళీరంబుతో బకమపుడుపలుక
నచటిమీనంబులన్నియు నాలకించి
యోబకంబ మమ్మిందఱ నుద్ధరింపఁ
గలిగితివి నేఁటియాపద గడపవలయు. 4

వ. అనినం గొక్కెర యొకింతప్రొద్దు చింతించి మీకు నేఁజే
యందగిన కార్యంబెద్దియనిన నామత్స్యంబు లిట్లనియె. 5

క. ఇంకని జలములుగలిగిన
నింకొక్క యగాధసరసి నిడినం జాలున్

సంకోచింపక మము నీ
యంకిలి వాపుటకు నీవ యర్హుఁడ వెందున్. 6

వ. అనిన నా బకం బిట్లనియె జాలరులవారింప నశక్తుండఁగా
ని మిమ్ము నొక్కొక్కరినె గ్రక్కున ముక్కునం గబళిం
చుకొని పోయి మీకు ననుకూలంబైన తావునఁ గ్రమ
క్రమంబున నందఱను బెట్టి వచ్చెదననిన నని సమ్మతించు
టయు నా బకంబు. 7

ఉ. ముక్కున నొక్కటిం గఱచి
మొక్కల మేమియు లేక పాఱి తా
నొక్క శిలాతలంబుపయి
నుండి రయంబున మెక్కివచ్చి వే
ఱొక్కటిఁ గొంచుఁబోయి యది
యుం దిని క్రమ్మఱఁ బాఱు తెంచి దా
నక్కఱ దీఱ మత్స్యముల
నన్నిఁటిఁ జంపెను గాంక్ష మీఱఁగన్. 8

వ. ఇట్లు క్రమక్రమంబునం గతిపయదినంబుల నాసరోవరం
బునంగల మత్స్యంబులనెల్ల భక్షించి మఱియుం దనివిచ
నక మత్స్యంబుల వెదకుచున్న బకంబుం గనుఁగొని కర్క
టకం బొక్కటి కదియం జనుదెంచి యిట్లనియె. 9

క. ఇమ్మడువు మీనములతో
నిమ్ములఁగూడాడి పెరిగి యున్నాఁడను జేరి

మమ్మ్రనముండితి నొంటిగఁ
గ్రిమ్మర లేనింక నన్నుఁ గొనిపోవఁగదే. 10

క. నాపుముఁ గుళీరమాంసం
బే వెనుకను నమలియెఱుఁగ నిదినేఁడొసఁగెన్
దైవంబెయనుచు దానిని
వేవేగం గఱచిపట్టె విహగంబెలమిన్. 11

క. మును మత్స్యంబుల భక్షిం
చినయెడనుం గొంచుఁబోయి శిలపైఁ దా వా
లిన మత్స్యమాంసమేదో
ఘనగంధం బెఱిఁగి యెండ్రి కడుఁజకితంబై. 12

వ. ఇద్దురాత్మ్ముండు కపటోపాయంబున వీనానంబులనెల్ల నిచ్చోటవధియించెవని యెఱింగి తనలో నిట్లని వితర్కించె.

క. సాహసములేనివానికి
నూహింపఁగ బ్రతుకుగలదె యొకట ధరిత్రిం
బాహువిజృంభితశత్రు
వ్యూహంబులఁజంపుఁ జచ్చునొంపెఘనుఁడిలన్. 1

వ. అని మఱియుం గుళీరంబు దన మనంబున. 1

ఉ. ఏలొకొ యుద్ధభూమి నొక
యించుకనిల్చి జయంబుఁ గైకొనన్
జాలుటలేక పాఱుపిరు
చావు శరీరము దాఁచుఁ దప్పునే

కాలవశంబుగాక యది
గాసక హీనుఁడు పాఱుఁ బ్రాజ్ఞుఁడౌ
వేళఁ దొలంగిపో కనుభ
వించును నిందును నందు సౌఖ్యముల్. 16

వ. అదియునుంగాక. 17

సీ. వైరంబు కొఱగాదు వసుధ నెవ్వారికి
నట్టిది బలవంత మయ్యె నేని
తగిన సాహాయ్యంబు దలఁగూర్చుకొని పగ
సాధింపవలయు నుత్సాహలీల
బలముఁ గూడకమున్న పగతుండు తటివేచి
గొదగొనిచిక్కించు కొనియెనేని
నొదుఁగక పగఱపై నుఱికి చంపుటయొండె
రణమున వారిచేఁ జచ్చుటొండెఁ
గీ. బాఱి కలకాల మెవ్వాఁడు బ్రతుకునంచుఁ
బ్రాణసందేహమునఁ దెగుఁ బ్రాజ్ఞుఁ డెఱిఁగి
సాహసము చేయ నాకును సమయమనుచు
నుఱికి కొక్కెర కంఠంబుఁ గొఱికి చంపె. 18

వ. ఇట్లు చంపి యాకులీరం బెటకేనియుం జనియె. 19

౧౮. భుజబలముకంటె బుద్ధిబలమే ఘనము.

ఉ. ఉగ్రవనంబులోన హరి
యొక్కెడ న్వసియించి సర్వస
త్వగ్రహణార్థియై బహువి
ధంబుల మాంసముఁ దించునుండఁ ద
ద్వ్యగ్రతఁ జూచి జంతుతతు
లన్నియుఁ గూడి మృగేంద్రుపావప
ద్మాగ్రము లొఁదల ల్గదియ
నార్తిమెయిం బ్రణమిల్లి యిట్లనున్. 1

సీ. అవధరింపు మృగేంద్ర యడవిజంతుసమూహ
మిదె విన్నపంబున కేఁగుదెంచె
నెట్లన్న నన్నింటి నెసరేఁగి యొక్కటఁ
జలపట్టి యొకనాఁటఁ జంపనేల
నిత్య మొక్కమృగంబు నీకుఁ గట్టడగాఁగఁ
బ్రీతి నాహారంబు పెట్టఁగలము
సమ్మతింపు మనిన సకలజంతువులకు
నట్లకానిమ్మని యభయ మొసఁగి
యనుప నవి హాయి నిత్యకృత్యంబుగాఁగ
నుదయ మయ్యెడికోలఁదికి నొకటిఁ జంప

నది భుజించి హర్యక్షము ముదముఁ బొందు
నీవిధంబునఁ జిరకాల మేఁగునంత. 2

క. పులి కోలుకాఁడు గావున
నఱయక వరుసెఱిఁగి వాని ననుపఁగ నొకనాఁ
డొలసి యొక చెవులపోతుకుఁ
గలయఁగ నిలువరుస యనుచుఁ గ్రక్కునఁ జెప్పన్. 3

గీ. పలుకు విన్నమాత్ర ప్రాణంబు చలియింప
శశక మపుడు మూర్ఛఁ జాలఁ దూలి
తెలిసి కన్నుదెఱచి దృష్టించి తలయూఁచి
దిగులుపుట్టి యాత్మ పగుల నొగిలి. 4

వ. ఆశశకంబు ముహూర్తమాత్రంబు చింతించి తెలివొంది
డెందంబు కొందలం బుడిపికొని వృద్ధుండయ్యును సాహసం
బుఁ దెచ్చుకొని తనలో నిట్లని వితర్కించె. 5

క. క్రూరమృగనిగ్రహాగ్ర
స్ఫారమహాబలమృగేంద్రు సాహస మెసఁగన్
వారింతుఁ ద్రుంతు నొక్కఁడ
సారంబగు నాదుబుద్ధిచాతుర్యమునన్. 6

వ. అని మఱియుం దనమనంబున. 7

క. బుద్ధికి నశక్యమగు నని
యుద్ధాత్రిం గానఁగలదె యిదె గెలిచెద నా

బుద్ధిబలంబున సింహము
నుద్ధతి యణఁగించి ప్రాణముత్తికిఁ బాయన్. 8

క. అనుచుఁ దలపోసి యాశశ
మనుమానింపుచును గదలునప్పటికి నినుం
డు నభోమధ్యగతుం డగు
డు నతిక్షుత్పీడచేఁ గడుంగ్రోధముతోన్. 9

గీ. అపుడుగఱచి కంఠీరవం బౌర యివ్వ
నమున మృగములు నేఁడు గర్వమున నేచి
దినదినంబును నాకుఁ బుత్తెంచుమృగము
ననుప విది యేమొకో యనునవసరమున. 10

వ. అడుగులు తొట్రుపడంగా
నడలొందినయదియపోలె నయ్యెయెడలన్
బుడమిఁ బడి మొగ్గి లేచుడు
గడుసరి యగుశశక మెయ్యఁ గదియం బోవన్.

క. అప్పుడు చూచి మృగేంద్రుఁడు
నిప్పులు కనుదోయినుండి నెగయఁగ నోరీ
చొప్పడదు వేళదప్పిన
యప్పటియశనంబు నాకు నహితం బగుచున్. 1.

క. అపరాహ్ణవేళదాఁకం
గపటంబున నిల్లు రానికారణ మేమీ

విపరీతంబులు పుట్టెనో
విపినంబున నున్న జంతువితతికి నెల్లన్. 13

వ. అని యివ్విధంబున రోషావేశంబునం బలుకుచున్నమృగేంద్రునకు సాష్టాంగదండప్రణామంబులు చేసి శశకం బిట్లనియె. 14

చ. కినియక చిత్తగింపు మొక
కీడును నాదెస లేదు నేఁడు సూ
ర్యుని యుదయంబువేళ నను
నొక్కమృగేందుఁడు వచ్చి యడ్డగిం
చిన నిది యేల యేలిక భు
జింపఁగఁబోయెడి నన్నుఁ బోవని
మ్మనిన వనంబు జంతునివ
హంబుల కేలిక నేన కానొకో. 15

వ. అనుచుఁ బెద్దయుంబ్రొద్దతండు నన్ను దేవరసమ్ముఖంబునకుఁ బనివినీక నిలిపి మఱియు నిట్లనియె. 16

క. నాకంటె నధికుఁ డెవ్వఁడు
నా కతనిం దెచ్చిచూపిన న్నిను మెత్తున్
లేకున్న నిన్నుఁ ద్రుంతుం
గాకని యతెఁ డప్పు డనుపఁ గడుభీతి మోయిన్. 17

క. ఆవిధ మెఱిఁగించుటకై
దేవర యున్నెడకుఁ బాఱుతెంచితి నీకుం

దేవల్లసినట్టి మృగమును
రా వినువం డనిన నతఁడు రభసంబెసఁగన్. 18

క. ఏవంక నుండు నాహరి
యేవేళకు నాకుఁ జిక్కు నేనేభంగిన్
భావించి యతనిఁ గడియుదు
నావుడు నాతనికి శశకనాథుం డనియెన్. 19

క. సింగరబాఁకలిగొని సా
రంగాది మృగాళి వెనుక రయమునఁ జనునీ
వంగీకరించి కదలుము
వెంగలి మృగరాజుఁబట్ట వేఱపేమిటికిన్. 20

క. అను పలుకువిన్నమాత్రన
తన మదిఁ గ్రోధానలంబు దరికొన శశకం
బున కనియె నోరి! ముందట
వనమున వాఁడున్న దెసకు వడిఁ జనుదునుచున్. 21

సీ. ఆమృగేంద్రుండు మహాజవంబునఁ బొఱ
నతనిముందఱఁ దాను నతిరయమున
నెలయించి చెవులపోతెంతయు దూరంబు
గొనిపోయి మున్నుచూచినయగాధ
జలములుగల కూప సన్నివేశంబున
నిలుచుండి సింహమునకు నివాస

యోగ్యంబు నెల విదె యూహించి దగ్గతి
చూడుమూయనఁ దొంగిచూడునప్పు
డాత్మదేహంబు కూపజలాంతరమునఁ
గాంచి వేఱొకసింహంబుగాఁ దలంచి
కన్నుగానక మాఖ్యంబు కతన నుఱికి
యపుడ మృతిఁబొందె దుర్బుద్ధియగుటఁజేసి. 22

వ. కావున నెంతటి బలవంతునైనను బుద్ధిబలంబునంజేసి బుద్ధిమంతుండు గెలుచు. 23

---

౧౯. క్రూరులనడుమ సాధులు మననేరరు.

చ. అతుల మహోగ్రకాననము
నందు మదోత్కటనామసింహ ము
ద్ధతిఁ జరియించుదానికిఁ బ్ర
ధానులు కాకము పుండరీకముఁ
బుతిగల జంబుకంబును గ్రి
మంబునఁ బంపొనరింపుచుండి యొ
క్కతఱి నరణ్యదేశమునఁ
గాంచిరి యుష్ట్రము నిండువేడుకన్. 1

మ. కని నీవెచ్చటనుండి వచ్చితనినం
గాకాది జంతుత్రియం
బునకున్ వందనమాచరించి యనియెన్
మున్ స్థావాహాయించు పీ
పున మోపింపఁగ మోసి డస్సి యెచటం
బోలేక దాఁగున్నవాఁ
డను మీరేగతి నన్నుఁ బ్రోచినను వే
డ్కన్నిల్తు మీపొందునన్. 2

వ. అని పలికిన యుష్ట్రంబునకు జంబుకంబిట్లనియె. 3

క. ఈ కాన నొక మృగేంద్రుఁడు
చేకొని సామ్రాజ్యపదవిఁ జెన్నువహించున్
మాకతఁడు కులస్వామిగఁ
గైకొని సేవింతు మెల్లకాలము కడఁకన్. 4

క. నీవును మాలో నొకఁడవు
గావున మృగరాజు సమ్ముఖంబున నిడి నే
నీవిధముఁ దెలియఁబలికి శు
భావహముగుభంగి నీకు ననుసంధింతున్. 5

క. అనుటయు నాలొట్టియయును
దనమది ముదమంది వెంటఁ దగిలిన వానిం
గొనిచని మృగపతిముందట
వినయముతో నతని తెఱఁగు వినిపించుటయున్.

వ. అమ్మృగేంద్రుండును నయ్యుష్ట్రంబు నభయవాక్యంబులఁ
బ్రమోదం బెసంగంజేసి కథనక నామధేయంబిడి నాపూ
ర్వామాత్యులలో నీ వొకండవై యుండుమని నియమించిన
గోమాయు పుండరీక కాకంబులం గలిసి యతిస్నేహంబు
నఁ బెద్దకాలంబున్న సమయంబున నొక్కనాఁడు మదోత్క
టుండు కాకవ్యాఘ్రి గోమాయూష్ట్రంబులం గనుంగొని
యిట్లనియె. 7

ఉ. కల్యమునందు భక్ష్యమును
గానక మేనుకృశించె రోగ దౌ
ర్బల్యము నాకుఁ గల్గుటను
భద్రగజేంద్ర శిరఃపలాద బా
హుల్యము లేమి నుద్ధతికి
నోపక చిక్కితిఁగాన దేహమై
కల్యము మాను కైవడి సు
ఖంబగు పథ్యముఁ దెచ్చిపెట్టుఁడీ. 8

వ. అని పలికిన మృగేంద్రునకు నన్నలువురు నేకవాక్యంబుగా
నిట్లనిరి. 9

ఆ. మీకుఁదగిన యాహారంబు మేము దెచ్చి
ప్రీతి నొకపూఁటకైనను బెట్టలేము
చాల నల్పులమగుట మాచంద మట్టి
దనిన మృగరాజు వారికిననియె నపుడు. 10

ఏపాటి యశనమబ్బిన
నాపాటిం బొ్రిద్దుగడపి యట్లుండెద నా
కీపాపపుఁ దెవులొదవెం
జూపోపక దైవమిట్లు సొంపడఁగించెన్. 11

వడిఁబోయి మీఁర లిప్పటి
కడిదికి నేమాంసమైన గ్రక్కునఁ గొని రం
డెడసేయ కనుచుఁ బనిచిన
గుఱువడి నలువురునుబోయి గహనములోనన్. 12

పొదలుచొచ్చి చూచి పుట్టలువీక్షించి
చెట్టుగుట్టమొదలు చేరికాంచి
గిరులు నదులుఁ దొనలు చరికించి పరికించి
కాన నొకమృగంబుఁ గానలేక. 13

కాకవ్యాఘ్రగోమాయూష్ట్రంబులు నలుదిక్కులకుం జెదరి వెదకంబోయి కథనకుండు వెలిగా నొక్కచో ముచ్చురుఁ గూడుకొన్న సమయంబునఁ గాకంబిట్లనియె.

స్వామిపనిపూనివచ్చిన చందమునకు
నడవిలో ఫల నేమియు నబ్బదయ్యెఁ
గంట కాహారుఁడైన యీకథనకాఖ్యు
నతని కాహారముగఁ జేయ ననువుగాదె. 14

తచ్ఛేషంబును మనకుఁ గొన్నిదినంబు లుదరపోషణంబు నకుం జాలు గతకాలంబున ననేక మృగమాంసంబుల మ

సలఁ బోషించిన రాజున కీసంకటంబుఁ బాపందగ దేయ
నఁ గాకంబునకు నివి యిట్లనియె.

గీ. అభయమిచ్చి కరుణ నందఱికంటెను
విభవమిచ్చిపట్టి విభుని మొరఁగి
మనము పనిఁజంప మదినెఱింగిన యేని
నాగ్రహించి మనల నాజ్ఞచేయు.

క. పేరెఱుకమాత్ర నధిపతి
చేరువ నంతంతఁ దిరుగు చిఱుతనినై నం
గారించనేని సచివుని
భూరమణుఁడు గినియు వీనిఁబోనఁగునె చంపన్.

వ. కావున మనస్వామి యెఱుంగకయుండ నతనిఁ జంపు
కార్యంబుగాదనినఁ బుండరీక జంబుకంబులకుఁ గాకం
ట్లనియె.

గీ. చావు తథ్యంబు మనకు విచారమేల
పెక్కు దివసంబు లాఁకటిపెల్లు కాచుచు
హరికి నెచ్చోట నేమియు దొరకదయ్యె
నరయ నింతకు దైవికంబట్లుకాదె.

చ. మది నధిక క్షుధార్తుఁడగు
మానవుఁ డాలిని బిడ్డ నొల్లఁ డిం
పుదనర సర్పముం దనకుఁ
బుట్టిన యండములన్ భుజించు నా